క్లుప్తంగా

ముద్దచర్మ వ్యాధి నివారణకు టీకాలు



కేటీదొడ్డి: ముద్దచర్మ వ్యాధి నివారణ టీకాలను ఆవులు, కోడె దూడలు, ఎద్దులకు అందించాలని సర్పంచ్ తిక్కన్న అన్నారు. మంగళవారం మండలంలోని సోంపురం గ్రామాల్లోని ఆఫీస్ సబార్డినెట్ మోహన్ ఆధ్వర్యంలో పశు శిబిరం నిర్వహించారు. ఆవులు, కోడెలు, ఎద్దులకు పశు వైద్య సిబ్బంది టీకాలు వేశారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోపాల్ మిత్రలు గోపాల్ రెడ్డి, భీమయ్య పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల బాధలు పట్టవా?

రాజోళి: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న కార్మికుల బాధలు ప్రజాప్రతినిధులకు పట్టడం లేదని సీపీఎం నాయకుడు విజయ్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ప్రతి కార్మికుడు ఉదయం నుంచి రాత్రి వరకు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ, అన్ని పనులను చూసుకుంటూ ప్రజలకు సేవ చేస్తుంటే, ప్రభుత్వం మాత్రం వారికి సమయానికి వేతనాలు ఇవ్వకుండా వేధిస్తోందని ఆరోపించారు. జీతాలు రాకపోవడంతో కార్మికులకు కుటుంబ పోషణ భారంగా మారిందని, కిరాణ సామాన్లు తెచ్చుకునేందుకు అప్పులు చేసి ఇబ్బందులు పడుతున్నారన్నారు. వీలైనంత త్వరగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను అందివ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

గ్రామాలను శుభ్రంగా ఉంచండి

మానవపాడు: మండలంలోని ఆయా గ్రామాల్లో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీఓ ఆంజనేయరెడ్డి సూచించారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మురుగుకాల్వలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని కార్యదర్శులను ఆదేశించారు. ప్రజలు రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

బిల్లుల పేరుతో దోపిడీ

రాజోళి: కరెంట్ అధికారులు బిల్లుల పేరుతో ప్రజలను దోచుకుంటున్నారని బీజేపీ మండల అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. విద్యుత్ అధికారులు నెల రోజులకు బిల్లు తీయకుండా తమకు ఇష్టమొచ్చినట్లు, వారికి ఆదాయం వచ్చే విధంగా బిల్లులు తీస్తున్నారన్నారు. మండలంలోని చాలా గ్రామాల్లో అమాయక ప్రజలను, చదువురాని వారిని ఆసరా చేసుకుని, యూనిట్లు పెరిగే విధంగా బిల్లులు తీస్తున్నారని, దీన్ని గమనించి సంబంధిత అధికారులను నిలదీస్తే సమాధానం ఇవ్వకుండా దాటేస్తున్నారని అన్నారు. మండలంలో పలు చోట్ల ఉన్న విద్యుత్ సమస్యలపై సంబంధిత అధికారులు నిర్లక్ష్య దోరణితో వ్యవహరిస్తున్నారన్నారు. అధికారుల తీరు ఇలాగే ఉంటే పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

మద్యం పట్టివేత

ఉండవెల్లి: మండలంలోని బస్వాపురంలో అక్రమంగా నిల్వ చేసిన మద్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వివరాల్లోకి వెళితే గ్రామంలోని బెల్టు షాపులలో పోలీసులు తనిఖీ చేసి గ్రామానికి చెందిన మద్దిలేటి, శ్రీనువాసులుకు చెందిన కిరాణ షాపుల్లో నిల్వ ఉంచిన బీర్లు, క్వార్టర్ సీసాలను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ బాలరాజు తెలిపారు. పట్టుకున్న మద్యం విలువ రూ.7 వేలకు పైగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని ఆర్ గార్లపాడుకు చెందిన తెలుగు వెంకటేష్, ధర్మవరం గ్రామానికి శివరాంరెడ్డిలు అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో తనిఖీ చేశారు. వారి నుంచి 7.2 లీటర్లు (రూ. 5740 విలువ గల) మద్యాన్ని అదుపులోకి తీసుకున్నట్లు కోదండాపురం ఎస్ఐ కృష్ణదేవా తెలిపారు. ఇటిక్యాల మండలంలోని చాగాపురం గ్రామానికి చెందిన చిట్టిబాబు అనుమతి లేకుండా బెల్టు షాపు నడుపుతూ మద్యం విక్రయిస్తుండడంతో పోలీసులు తనిఖీ 12 లీటర్ల రూ. 5270 విలువ గల మద్యాన్ని అదుపులోకి తీసుకున్నట్లు ఇటిక్యాల ఎస్ఐ అశోక్‌బాబు పేర్కొన్నారు.

వేధింపులపై కేసు నమోదు

గద్వాల రూరల్: భర్త, అత్త వేధించడంతో వారిపై కేసు నమోదైన ఘటన రేవులపల్లి పోలీస్ స్టేషన్‌లో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. మండలంలోని మన్నాపురం గ్రామానికి చెందిన తెలుగు సునీతను కొన్నేళ్ల క్రితం గద్వాల పరిధిలోని దౌదర్‌పల్లికి చెందిన తెలుగు నర్సింహులుకు ఇచ్చి పెళ్లి చేశారు. కొంతకాలం వీరి సంసారం సాఫీగా సాగింది. ఏడాదిన్నర కాలంగా అత్త నాగులమ్మ, భర్త నర్సింహులు ఆమెను వేధింపులకు గురి చేస్తూ వచ్చారు. 6 నెలలుగా సునీత తల్లిగారి ఊరైన మన్నాపురంలోనే ఉంటోంది. భర్త, అత్త వేధింపులపై మంగళవారం రేవులపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివానందంగౌడ్ తెలిపారు.



ధరూరులో అన్నపూర్ణ దేవి అలంకరణలో అమ్మవారు



మల్దకల్‌లో శ్రీగాయత్రి దేవి అలంకరణలో వాసవిమాత



చెన్నిపాడులో దుర్గమ్మకు పూజలు నిర్వహిస్తున్న భక్తులు

అన్నపూర్ణాదేవిగా దుర్గామాత



బీచుపల్లి జ్ఞానసరస్వతి ఆలయంలో విజయలక్ష్మీగా సరస్వతిదేవి



గట్టులోని భవానీ ఆలయంలో కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

గద్వాల రూరల్: శరన్నవరాత్రి ఉత్సవాలు ధరూర్ మండలంలో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కాళికాదేవి ఆలయంలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించినట్లు ఆలయ అర్చకులు కిష్టాచార్యులు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

శరన్నవరాత్రి ఉత్సవాల్లో ఆధ్యాత్మిక శోభ

గద్వాల: శరన్నవరాత్రి ఉత్సవాలు గద్వాల పట్టణంలో కన్నుల పండువగా జరుగుతున్నాయి. నడిగడ్డ ఇలవేల్పు జమ్ములమ్మ ఆలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. బాలాజీవీధిలోని శివాలయలో అమ్మవారు, కుమ్మర శాలివాహన ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. రాంగనర్, అశోక్‌నగర్ ఆలయాల్లో పూజలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకుట్టుకున్నాయి. బాలజీవీధిలో, తాయమ్మగుడిలో పూజలు, హోమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. కోటలోని చెన్నకేవశస్వామి ఆలయంలో అమ్మవారు వాహనంపై ఊరేగారు.

రాజోళి: దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా మంగళవారం అమ్మవారు అన్నపూర్ణ దేవిగా దర్శనమిచ్చారు. మండల కేంద్రంలోని అంబా భవానీ మాత ఆలయంతో పాటు, పలు చోట్ల ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహాల వద్ద భక్తులు ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు అన్నపూర్ణ దేవికి ఒడి బియ్యం పోసి పసుపు కుంకుమలు సమర్పించారు. అనంతరం అమ్మవారికి కుంకుమార్చనలు చేసి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

గాయత్రి దేవిగా వాసవిమాత

మల్దకల్: మండల కేంద్రంలోని వాసవిమాత ఆలయంలో అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్యసంఘం మహిళలు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాసులు, నాగరాజు, రమేష్, సత్యనారాయణ, నాగవల్లిక, నరేష్, వెంకటేష్, రామక్రిష్ణ, రాజు, ఉపేంద్రశెట్టి, గంగాధర్, సురేష్, ప్రవీణ్, నర్సింహ్మయ్య, అశోక్ పాల్గొన్నారు.

దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

మానవపాడు: మండలంలోని చెన్నిపాడులోని దుర్గమ్మను చెన్నకేశవస్వామి యూత్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించారు. పండితులు శ్రీకాంత్‌శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు, కుంకుమార్చనలు, ప్రత్యేక ఆటపాటలతో దుర్గమ్మకు నైవేద్యం సమర్పించారు. కార్యక్రమంలో కృష్ణ, మునిస్వామి, రాఘవేంద్ర, ముని పాల్గొన్నారు.

గట్టు: దేవీ నవరాత్రుల్లో భాగంగా మూడో రోజు అమ్మవారు అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. మండల కేంద్రానికి చెందిన మహిళలు అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన నిర్వహించారు. కొబ్బరి అన్నంతో అమ్మవారికి ప్రసాదం తయారు చేసి, సమర్పించారు. ఎస్ఎస్‌కే సమాజ్ వారు ఆలయం దగ్గర ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. కోట్లగేరి కాళికాదేవి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అయిజ: పట్టణ సమీపంలోని స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. భక్తులు మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వరస్వామివారి ఉత్సవ విగ్రహాలను సింహ వాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

శాంతినగర్: దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణ దేవిగా భక్తులతో పూజలందుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక అలంకరణను నవీన్‌స్వామి, లక్ష్మణ్‌స్వామి, వినయ్‌కౌశిల్‌శర్మలు వివిధ రకాల పూలమాలలు, వస్త్రాలతో అలంకరించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు రావూరి సురేష్‌కుమార్ భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు

అయిజ: మండల కేంద్రంలో కాళికా దేవి, శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి, అంబా భవానీ ఆలయాల్లో భక్తులు ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఆలయాల్లో అర్చకులు అమ్మవార్లను వివిధ రూపాలలో అలంకరించి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు చేశారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిక్కిరిసిపోయాయి. భక్తులకు భోజన వసతి కల్పించారు.

వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

ఎర్రవల్లిచౌరస్తా: ఎర్రవల్లి మండలంలోని మూడో రోజు బీచుపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో దుర్గామాత మంగళగౌరి అలంకరణలో, జ్ఞాన సరస్వతి ఆలయంలో సరస్వతిదేవి విజయలక్ష్మి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. చుట్టు పక్కల ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.

భక్తిశ్రద్ధలతో బ్రహ్మోత్సవాలు

అయిజ: పట్టణ సమీపంలోని స్వయంభు కట్టకింద తిమ్మప్ప స్వామి ఆలయంలో నవరాత్రి బ్రహ్మోత్సవలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. భక్తులు మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో శ్రీదేవి, భూదేవి సమేతంగా వేంకటేశ్వరస్వామివారి ఉత్సవ విగ్రహాలను సింహ వాహనంపై ఊరేగించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరుకావడంతో ఆలయ పరిసర ప్రాంతాలు కిక్కిరిసిపోయాయి. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



సింహవాహనంపై ఊరేగుతున్న స్వామివారు

కాంగ్రెస్ పార్టీలో చేరిక



కాంగ్రెస్ పార్టీలో చేరిన నసనూరు కార్యకర్తలతో ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్

శాంతినగర్: రాజోళి మండలంలోని నసనూరుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, రైతులు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారిని ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ సాధారంగా ఆహ్వానించారు. శాంతినగర్ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో నసనూరుకు చెందిన 50 మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, అలంపూర్ మండలం సింగవరం1 గ్రామానికి చెందిన సర్పంచ్ రాంప్రసాద్ మంగళవారం పార్టీలో చేరగా వారందరికి పార్టీ కండువాలు కప్పి సంపత్‌కుమార్ ఆహ్వానించారు.

మానవపాడు: మండంలోని చెన్నిపాడులోని 50మంది యువకులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజలు, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగన్‌మోహన్ నాయుడు, కో ఆప్షన్ మెంబర్ మహ్మద్ సిరాజ్, యువకులు శేఖర్, అనిల్, సుభాష్, నాగార్జున్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



అంత్యక్రియలో పాల్గొన్న డీకే అరుణ

కేటీదొడ్డి: మండలంలోని నందిన్నె గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ప్రకాష్‌రావు తల్లి సునీతమ్మ మృతి చెందడంతో ఈ విషయం తెలుసుకున్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరై అంత్యక్రియలో పాల్గొన్నారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామచంద్రా రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, పట్టణ అధ్యక్షుడు బండల వెంకట్రాములు, సంజీవ్ భరద్వాజ్, కిష్టన్న పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక



బీజేపీలో చేరిన బీఆర్ఎస్ నాయకులు

గద్వాల: ధరూర్ మండలం ఖమ్మంపాడు, ఇర్కిచేడు తండాలకు చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరారు. మంగళవారం వారికి బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ పార్టీ కండువా కప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు రామచంద్రారెడ్డి, గడ్డం కృష్ణారెడ్డి, రామచంద్రారెడ్డి, సరళమ్మ పాల్గొన్నారు.

మందకృష్ణ పోరాటం ఎంతో గొప్పది

రాజోళి: దళితుల అభ్యున్నతి కోసం మంద కృష్ణ మాదిగ చేస్తున్న పాదయాత్ర ఎంతో గొప్పదని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడారు. ఎమ్మార్పీస్ స్థాపించి సమాజంలో చైతన్యం తెచ్చిన ఆయన అక్కడితో ఆగిపోకుండా వర్గీకరణ కోసం నిరంతరం పోరాడుతూనే ఉన్నారన్నారు. ఆయన చేసే ఈ యాత్రకు అందరూ పెద్ద ఎత్తున తరలివెళ్లి మద్దుతు పలకాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల నిబంధనలు పాటించాలి



ఎర్రవల్లిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎస్ఐ అశోక్‌బాబు

ఎర్రవల్లిచౌరస్తా: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు వచ్చే శాసనసభ ఎన్నికల దృష్ట్యా ప్రతి ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఇటిక్యాల ఎస్ఐ అశోక్‌బాబు అన్నా రు. మంగళవారం ఎర్రవల్లి మండల కేంద్రంలోని ప దో పటాలంలో 14, 15 పోలింగ్ కేంద్రాలను పోలీస్ సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ జోగుల రవి, వెంకటన్న ఉన్నారు.

వీడిన అలసత్వం

సాక్షి ఎఫెక్ట్..

గద్వాల రూరల్: రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం ఈనెల 9వ తేదీన షెడ్యూల్ విడుదల చేసి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటికీ జిల్లా కేంద్రంలో మాజీ ప్రధానులు ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ, మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు ఎలాంటి ముసుగులు కప్పకుండా కోడ్ అమలు చేయడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించారు. దీంతో 'గద్వాలలో కోడ్ కూయలేదు' అనే శీర్షికతో ఈనెల 15వ తేదీన 'సాక్షి' దినపత్రిక వెలుగులోకి తీసుకొచ్చింది. దీనిపై స్పందించిన అధికారులు మంగళవారం విగ్రహాలకు ముసుగులు వేసి కోడ్‌ను అమలు చేశారు.



మాజీ ప్రధాని ఇంధిరాగాంధీ విగ్రహానికి వేసిన ముసుగు



మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ విగ్రహానికి వేసిన ముసుగు

'బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు'



ధరూరు మండలం ఉప్పేరులో మాట్లాడుతున్న బండ్ల జ్యోతి

గద్వాల రూరల్: ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా బీఆర్ఎస్ గెలుపు ఎవరూ ఆపలేరని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని ఉప్పేరు, జీరబండ గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. ఉప్పేరులో చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు డీఆర్ విజయ్‌కుమార్, ఎంపీటీసీ రేణుక, నాయకులు రఘువర్ధన్‌రెడ్డి, డీఆర్ శ్రీధర్, భీంరెడ్డి, పురుషోత్తంరెడ్డి, సంజీవ్, భరత్‌సింహారెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, రాధ పాల్గొన్నారు.

సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంకే బీఫాం ఇవ్వాలి



అలంపూర్‌లో సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అలంపూర్: సీఎం కేసీఆర్ ముందుగా ప్రకటించినట్లు సిట్టింగ్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహంకే బీఫాం ఇవ్వాలని అలంపూర్ మండల, మున్సిపాలిటీ ప్రజా ప్రతినిధులు, నాయకులు విజ్ఞప్తి చేశారు. అలంపూర్ పట్టణంలోని షాదీఖాన భవనంలో మండల, మున్సిపాలిటీలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల, ప్రజా ప్రతినిధుల మద్దతు ఎమ్మెల్యే అబ్రహంకే ఉందన్నారు. పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ తమ అందరి నిర్ణయాన్ని పరిగణలోకి తీసుకొని ముందుగా అభ్యర్థిని ప్రకటించిన సిట్టింగ్ ఎమ్మెల్యేకు బీ ఫాం ఇవ్వాలన్నారు. తమ నిర్ణయాన్ని పార్టీ అధిష్టానం పరిగణంలోకి తీసుకోకపోతే మూకుమ్మడిగా రాజీనామా చేస్తామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శంషాద్ ఇస్మాయిల్, ఎంపీపీ బేగం, ఎంపీటీసీ రజియాబీ, సర్పంచ్‌లు లలితమ్మ, అయ్యన్న, కో-ఆప్షన్ సభ్యులు అల్లబఖష్, కౌన్సిలర్లు షకీనబీ, లక్ష్మీదేవమ్మ, నాయకులు బీచుపల్లి, లక్ష్మన్న, రంగస్వామి, నరసింహ, నర్సన్నగౌడు, చిన్నస్వామి, జితేందర్‌గౌడు, ఫయాజ్, దేవరాజు, కృష్ణ, మహేష్ నాయుడు, నరేంద్ర, శేఖర్‌రెడ్డి, గరీబ్ బాషా, చాంద్‌బాషా ఉన్నారు.

గెలుపు కోసం ప్రతి జట్టు శ్రమించాలి



లింగాపురంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్, ఎంపీపీ

గట్టు: గెలుపు కోసం చివరి దాకా కృషి చేయాలని జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ జంబురామన్‌గౌడు, ఎంపీపీ విజయ్‌కుమార్‌లు క్రీడాకారులకు సూచించారు. మంగళవారం లింగాపురంలో ప్రీమీయ ర్ లీగ్ క్రికెట్ ఓపెన్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. దసరా పండుగ సందర్భంగా లింగాపురంలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పండుగల సందర్భంగా ఇలాంటి పోటీ లు నిర్వహించడం ద్వారా క్రీడాకారుల్లో స్నేహభా వం పెంపొందుతుందన్నారు. కార్యక్రమంలో మా చర్ల సర్పంచ్ సిద్ధిరామప్ప, నాయకులు రామునాయుడు, వెంకటేష్, జయరాంగౌడు, తిమ్మప్ప, బల్గెర రమేష్ పాల్గొన్నారు.

మహిళలకు వైద్య పరీక్షలు



మానవపాడులో వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రిజ్వానా తాన్విర్

మానవపాడు: ఆరోగ్య మహిళా సమావేశంలో భాగంగా మంగళవారం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ రిజ్వానా తాన్విర్ ఆధ్వర్యంలో మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళా ఆరోగ్య శిబిరంలో అందుతున్న సేవలు, సమస్యలపై పలు ఆరోగ్య సమస్యలను పరీక్షించారు. 61మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మహిళలకు మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, చంద్రన్న, సంధ్యారాణి, తిరుమాల్‌రావు, ప్రసన్న, రాణి, కృష్ణవేణి, షాజహాన్, రేవతి, సోని, రసీదు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయం ప్రారంభం



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న స్నిగ్ధారెడ్డి

గద్వాల రూరల్: మండల కేంద్రంలో బీజేపీ కార్యాలయాన్ని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే స్నిగ్ధారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కొద్ది రోజులు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు రాజేష్, నాయకులు ప్రతాప్, కిష్టన్న, లక్ష్మీరెడ్డి, అంజిరెడ్డి, హన్మంతరాయ, లక్ష్మన్న, రామిరెడ్డి, శేఖర్‌రెడ్డి, రాములు, రాజు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99516 02829
మహబూబ్‌నగర్ జిల్లా: 90102 34478, 90105 22215, 97051 35557, 90108 69797, జడ్చర్ల: 97051 35557
నాగర్‌కర్నూల్ జిల్లా: 90100 06785
వనపర్తి జిల్లా: 95539 55603
జోగుళాంబ గద్వాల జిల్లా: 95539 55603
నారాయణపేట జిల్లా: 90109 62007
Office mail : advtmbnr@gmail.com